# కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంను చేద్దాం

### కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ సీతాలక్ష్మి

### గడపగడపకూ ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ల బృందం

కొత్తగూడెం అర్బన్, నవంబర్ 13 : కొత్తగూడెం నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావుకు ఓటువేసి కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేద్దామని మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. సోమవారం పాతూరులోని పురాతన మహాలక్ష్మమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేసి 'గడపగడపకూ వనమా' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్ల బృందం ఇంటింటికీ వెళ్లి సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళలు, దివ్యాంగుల పింఛన్, పేదింటి ఆడపిల్లల పెళ్లి కోసం కల్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుల కోసం రైతుబంధు, రైతుబీమా, ప్రతి ఇంటికి మంచినీరును అందిస్తున్నదని, ఇంతగా చేస్తున్న కేసీఆర్‌ను మూడోసారి సీఎంను చేయాలని ఓటర్లను కోరారు. కౌన్సిలర్లందరూ 3వ, 4వ వార్డుల్లో చేసిన ఇంటింటి ప్రచారానికి అనూహ్య స్పందన లభించింది. కార్యక్రమంలో కౌన్సిలర్లు సాహేరాబేగం, కూరపాటి విజయలక్ష్మి, మోరె రూప, వనచర్ల విమల, అజ్మీరా సుజాత, మాదా సత్యవతి, కౌడగాని పరమేశ్, వేముల ప్రసాద్, బండి నర్సింహారావు, పల్లపు లక్ష్మణ్, అంబుల వేణుగోపాల్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మహ్మద్ యూసుఫ్, మోరె రమేశ్, కూరపాటి సుధాకర్, బాలశెట్టి సుందర్‌రాజు, కనుకుంట్ల శ్రీను, కోసున వాసు, విజయ్, అజ్మీరా పూర్ణ, ఎంఎ రజాక్, గుమ్మడెల్లి దుర్గ, పిల్లి కుమార్, మాదా శ్రీరాములు, పితాని సత్యనారాయణ, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



ఇంటింటికీ ప్రచారం చేస్తూ ఓటు అభ్యర్థిస్తున్న కౌన్సిలర్లు

### తాతయ్య గెలుపు కోసం..

పాల్వంచ, నవంబర్ 13 : కొత్తగూడెం ఎమ్మెల్యే నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు గెలుపు కోసం ఆయన మనుమరాళ్లు ప్రచారంలోకి దిగారు. సోమవారం పాత పాల్వంచలోని వనమా నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. రాబోయే 15రోజులు వనమా గెలుపు కోసం యువతతో కలిసి విస్తృతంగా ప్రచారం చేస్తామని తెలిపారు. ఊరూవాడా గడపగడపకు తిరిగి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివస్తామన్నారు. వనమా మనుమరాళ్లు వనమా శ్రీహర్షిణి, వనమా మనీషా, బీఆర్ఎస్వీ అధ్యక్షుడు బత్తుల మధుచంద్, జిమ్ శ్రీను, ఖాజా మొయినుద్దీన గూని యశ్వంత్, దుర్గా, ప్రవీణ్, బర్ల అన్వేష్, శ్రవణ్, గౌస్ పాషా, యువకులు పాల్గొన్నారు.



ఓటు అభ్యర్థిస్తున్న కౌన్సిలర్లు



ప్రచారానికి బయల్దేరి వెళ్తున్న వనమా మనుమరాళ్లు

## కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు



కనకదుర్గమ్మ అమ్మవారు

దుమ్ముగూడెం, నవంబర్ 13 : దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో సోమవారం అమావాస్య సందర్భంగా అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకొని తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు.

# అంబరాన్నంటిన దీపావళి సంబురాలు

### ఆలయాల్లో ప్రత్యేక పూజలు

### పటాకులతో పిల్లలు, పెద్దల సందడి

కొత్తగూడెం టౌన్, నవంబర్ 13 : చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే పండుగ దీపావళి. ఆదివారం కుల మతాలకు అతీతంగా ఉత్సాహభరిత వాతావరణంలో పండుగను జరుపుకున్నారు. ఇళ్ల ముంగిళ్లను బంతిపూలు, ముగ్గులతో అలంకరించారు. మట్టి ప్రమిదలను వరుసగా పెట్టి ఒత్తులతో దీపాలు వెలిగించారు. పిల్లలు, పెద్దలు పటాకులు కాల్చి సంబురాల్లో మునిగితేలారు. కుటుంబసమేతంగా నూతన వస్త్రాలు ధరించి భక్తిశ్రద్ధలతో నోములు, లక్ష్మీ పూజలు చేశారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా దీపావళి పండుగను ఆనందోత్సాహాల నడుమ జరుపుకున్నారు. పటాకులు కాల్చే విషయంలో జాగ్రత్తలు తీసుకుంటూ అందరి ఆరోగ్యాన్ని పరిరక్షించేలా పండుగను నిర్వహించారు. ముందుగానే ఇళ్లను శుభ్రం చేసుకొని పండుగరోజు నూతన వస్త్రాలు ధరించి, కొత్తగా కొనుగోలు చేసిన వెండి, బంగారు ఆభరణాలను పూజలో ఉంచి ధనలక్ష్మిని ఆరాధించారు. అష్టైశ్వర్యాలు సిద్ధించాలని కోరుకున్నారు. ఆలయాల్లో, ఇళ్లల్లో మహిళలు పూజలు చేశారు. త్రయోదశి రోజున ఏ వస్తువు కొన్నా శుభం జరుగుందనే నమ్మకంతో కొందరు నూతన వస్తువులు, వాహనాలను కొనుగోలు చేసి పూజలు చేశారు. ఆలయాలను రంగురంగుల విద్యుత్‌దీపాలతో అలంకరించారు. పండితులు, అర్చకులు, సంస్కృతి సంప్రదాయ పద్ధతుల్లో ఆలయాల్లో కార్యక్రమాలు నిర్వహించారు. శివాలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఇళ్లలో ఇష్టమైన పిండి వంటలు చేసుకున్నారు. ప్రజలు ఒకరికొకరు దీపావళి శుభాకాంక్షలు చెప్పుకున్నారు. పిల్లలు, పెద్దలు పటాకులు కాల్చి సందడి చేశారు. వెలుగులు విరజిమ్మే కాకరపూలు, కాంతులు పూసే చిచ్చుబుడ్లు, నింగినంటే రకరకాల రాకెట్లు, బాంబులు పేల్చి సంబురంగా వేడుకలు జరుపుకున్నారు.



రామవరంలో..



పాల్వంచలో..



పాల్వంచలో..



పాల్వంచలో..

### పాల్వంచ పట్టణంలో..

పాల్వంచ, నవంబర్ 13 : పాల్వంచ పట్టణంలో ఆదివారం దీపావళి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొలిచారు. పాల్వంచలోని వ్యాపార సముదాయాల్లో పండుగ సందడి నెలకొంది. వ్యాపారులు షాపుల ఎదుట దీపాలు వెలిగించి పటాకులు కాల్చారు. తమ కుటుంబ సభ్యుల్లో గతించిన వారిని జ్ఞాపకం చేసుకుంటూ శ్మశానవాటికల్లోని తమ వారి సమాధుల వద్ద దీపాలు వెలిగించి వారికి ఇష్టమైన తినుబండారాలను పెట్టారు. రాత్రి వరకు సమాధులపై దీపాలు వెలిగించి అక్కడే పటాకులు కాల్చారు. కుటుంబ సభ్యులతో కలిసి పండుగను సంబురంగా జరుపుకున్నారు.


మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
Classifieds

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

★మన పట్టణంలో కొత్తగా స్థాపించిన బ్రాంచ్ నందు పని చేయుటకు ఇంటర్, డిగ్రీ, బి.టెక్, PG చదివిన అభ్యర్థులు కావలెను. వర్క్ ఫ్రం హోం కలదు. సెల్: 7993700904, 9849610732, 9182915586.
NTW-315292

**PLOT FOR SALE**



★Iconic infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవే లలో. ఫోన్: 9154102338.
KMM-NT-320527

**HMDA అప్రూవ్డ్ ప్లాట్లు**

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

**WANTED DENTISTS**

జగ్గయ్యపేటలోని ప్రఖ్యాత డెంటల్ హాస్పిటల్‌లో పనిచేయుటకు BDS డాక్టర్స్ కావలెను. ఆకర్షణీయమైన శాలరీ మరియు ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. వివరాలకు సంప్ర॥9966108455 & 9160782031.
NLG-

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైనా సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616